# ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు వేలాదిమంది తరలిరండి...

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్

**జనసముద్రం న్యూస్ జులై 11 తుంగతుర్తి :**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 14వ తారీఖున కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అయిన సన్న బియ్యంపంపిణీ కార్యక్రమం పై కొత్త రేషన్ కార్డుల పంపిణీ లో భాగంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది దీనికి గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరు అవుతున్నారు కాబట్టి ఈ భారీ బహిరంగ సభను విజయవంతం



చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో... రాష్ట్ర రైతు సమన్వయ కర్త కమిటీ చెవిటి వెంకన్న యాదవ్ తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బి. ఎన్) మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ జై భీమ్ సేవ సంవాద్ బాధ్యులు మాచర్ల అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజయ్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాభారతం రచయిత వ్యాస మహర్షి జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ జులై 11 ( పామిడి)**

మన సనాతన ధర్మంలో గురువుకు, గురు పరంపరకు ఎంతో విశిష్టత ఉంది. అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును చూపిస్తూ మార్గదర్శనం చేసే గురువులను సదా గౌరవించాలి..గురుపూర్ణిమ శుభాకాంక్షలు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ జి అధ్యక్షతన అనంతపూర్ జిల్లా అధ్యక్షులు రాజేష్ సూచన మేరకు పామిడి బిజెపి మండల అధ్యక్షుడు చౌహాన్అంజినాయక్ ఆధ్వర్యంలో గురుపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా పామిడి పీఠాధిపతి.

సురేంద్ర మహారాజు ని బద్రీనాథ్ సాధు యోగి బ్రహ్మ యోగి . కవి. నారాయణమూర్తి. జాతీయ అవార్డు యోగా టీచర్ సంధ్యారాణి. అబ్దుల్ కలాం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పీటర్ విజయ్ ని అభయ బ్లడ్ డైనోసార్ వ్యవస్థాపకులు. నవీన్ కుమార్. షామీర్. 50 సార్లు పైగా రక్తదానం చేసినటువంటి నరేష్ కుమార్ ఎర్రిస్వామి. కాశిరెడ్డి నాయన ఆశ్రమం నిర్వాహకులు పూజారి



లక్ష్మీదేవి బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎంకే కుమారస్వామి.రామ్ నరేష్. మండల ఉపాధ్యక్షులు యాతం వెంకట్రాంరెడ్డి. సహాయ కార్యదర్శిలు. వరలక్ష్మి. బి లక్ష్మి. కోశాధికారి సురేంద్ర కుమార్ గురుపూజ కార్యక్రమం ఇన్చార్జ్ రంగరాజు బిజెపి కార్యకర్తలు అందరూ ఘనంగా పై వారందరినీ సన్మానించడం జరిగింది.

# ఘనంగా ఆంధ్ర షిరిడిసాయి మందిర్లో గురు పౌర్ణమి వేడుకలు

## బాబా వారిని దర్శించుకోవడం కోసం పోటెత్తిన భక్తులతో కిక్కిరిసిన ఆలయం

**జనసముద్రంన్యూస్ బిక్కవోలు, జూలై: 11**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఆంధ్ర శిరిడిగా పేరుగాంచిన సాయిబాబా వారి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారుబలబద్రపురం శ్రీఆంధ్ర షిరిడిసాయిబాబా వారి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా గణపతి హెూమం,దత్తాత్రేయ హెూమం, ధునిపూజ, శ్రీ సాయిబాబా వారికి దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ చక్ర అమ్మవారికి మహాన్యాస రుద్రాభిషేకం,లక్ష పత్రి పూజ అమ్మవారికి నవావరణార్చన, కుంకుమార్చన మరియు విశేష పూజలుజరిగాయి.ఉదయం 7 గంటల నుండి11వరకు మూలవిరాట్ బాబా వారికి భక్తులు స్వయంగా తమ చేతులతో పాలాభిషేకం చేసుకున్నారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి



సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు బాబావారిని దర్శించుకున్నారు. ఆషాడ మాసం గురు పౌర్ణమి గురువారం కావడంతో సాయినాధుని దర్శనార్ధం జిల్లా నలుమూలాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది సుమారు కిలోమీటర్ల మేర క్యూ లైన్ లో వేచి ఉండి మండుటెండను సైతం లెక్కచేయకుండాబాబా వారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.ఉదయం 11 గంటల నుండి అన్నప్రసాద వితరణ జరిగింది మధ్యాహ్నం రెండు గంటలకు బలభద్రపురవీధులలోస్వామివారిపల్లకీమహెూత్సవం తో భక్తులందరికీ దర్శనమిచ్చాడు.ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడానికి సహకరించిన పోలీస్ వారికి,భక్తులకు, గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు, మీడియా మిత్రులకు ఆలయ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల పురుషోత్తం రెడ్డి మరియు ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు